# సాహిత్యసభలు–

## నెల్లూరులో అమరేంద్ర–శ్రీనాధ జయంతిలో ఆచార్య దివాకర్ల–వాకాడులో సినారె

దుర్గా రామమూర్తిగారు ఏర్పాటుచేసిన 2½ వేల రూపాయల నిధితో జరుగుతున్న దుర్గా సుబ్రహ్మణ్యశర్మగారి జయంతుల్లో మూడోది ఇటీవల వర్ధమాన సమాజం తరఫున టౌన్ హాల్లో జరిగింది. ఈ సంవత్సరం రు. 116 ల సన్మాన గ్రహీతగా శ్రీ అమరేంద్రగారు వచ్చారు. ఉదయగిరి కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎస్. సుదర్శనంగారు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో శర్మ గారి ప్రతిభావిశేషాలనుగూర్చి శ్రీ మరుపూరు కోదండరామరెడ్డిగారు ప్రసంగించారు.

అమరేంద్రగారు ఇటీవలనే ఆంగ్లంలో అమెరికన్ కవి 'వాల్ట్ విట్మన్' పై పరిశోధనచేసి డాక్టరేట్ పట్టా పుచ్చుకున్న వారు కాబట్టి విట్మన్‌గారి విశ్వకావ్యం 'లీవ్స్ ఆఫ్ ది గ్రాస్' లోని కవితా విశేషాలనుగూర్చి చక్కని పరిచయ ప్రసంగం చేశారు.

విట్మన్ తనకావ్యంలో ఎన్నోవిషయాలనుగూర్చి చెప్పారని, 85 సంవత్సరాల పాటు తనహృదయంలో కల్గిన వ్యాకంపనాలన్నిటికీ కావ్యరూపమిచ్చారని, Concentric circles (విస్తరిస్తూ వచ్చిన ఆవర్తాలుగా) ఆతనికావ్యం విస్తరిస్తూ వచ్చిందని అంటూ– ఆ కావ్య వైశాల్యాన్ని గూర్చి వొకాయన– Whitman has cramped a continent in the covers of a book- అన్నారని చెప్పారు. మరొకాయన– It has a strange mixture of Bhagavat githa and Newyork Herald— అన్నారట.

విట్మన్ తనకవితలో– తనతర్వాత రాబోయే ఇమేజిజమ్ (ప్రతిమావాదం), సింబాలిజమ్ (ప్రతీకవాదం), స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్ (చైతన్యస్రవంతిధోరణి) రచనావిధానం– వగైరా ఎన్నో కవిత్వధోరణులను తొలిగా ప్రవేశపెట్టిన మార్గదర్శిగా పేర్కొంటూ– అటు పద్యమూ గాకుండా ఇటు గద్యమూగాకుండా వొక హృద్యమైన గమనం కల్గిన కవిత్వం విట్మన్‌ది అన్నారు.

అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. సుదర్శనం తన మలివలుకుల్లో విట్మన్ కవిత్వంలోని తాత్వికపరమైన కొత్తకోణాలను స్పృశించారు. విట్మన్‌ను గూర్చి డి. హెచ్. లారెన్సు పేర్కొన్న వాక్యాలనుగూర్చి చర్చ చేస్తూ ఆతని కవిత్వపరిమితులను స్పష్టీకరించారు. ఇటీవల తాను ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీవారు జెహ్నర్ పండితుని సంపాదకత్వాన వెలువరించిన భగవద్గీత ప్రచురణను చదువుతుంటే– సోల్ మిస్టిక్, గాడ్ మిస్టిక్, నేచర్ మిస్టిక్, సెల్ఫ్ మిస్టిక్– ఇట్లా మిస్టిసిజమ్‌లోని వివిధ స్థాయీభేదాలను గూర్చి ఆ సంపాదకుడు స్పష్టంగా వర్గీకరించారనీ; విట్మన్ కవిత్వంలోని భావావేశం చూచినతర్వాత– ద్వంద్వాతీత స్థితి చేరుకోలేని అరవిందుడిలాగానే విట్మన్ తత్వవస్థాయికి చెందిన నేచర్ మిస్టిక్‌గానే తనకు గోచరిస్తున్నారనీ భరతవాక్యం పల్కారు.

★ ★ ★

మొన్న 11 తేది వర్ధమాన సమాజం తరఫున టౌన్‌హాల్లో శ్రీనాథ జయంతి జరిగింది. 3 వేల రూపాయల మూలధనంతో శ్రీ వై. వి. రెడ్డిగారు ఏర్పర్చిన ట్రస్టు రాబడితో గత సంవత్సరంనుండి యేటేటా శ్రీనాథ జయంతి జరగడం ప్రారంభమైంది. ఈ సంవత్సరం 200 రూపాయల సన్మాన గ్రహీతలుగా నెల్లూరు మదరమాగిన పండితులు శ్రీ వేటూరు రామదాసయ్యంగారు ఎన్నిక చేయబడ్డారు. శ్రీ దివాకర్ల వెంకటావధాని గారు అధ్యక్షత వహించారు. సభ రాత్రి 9-40 దాకా జరిగినా ఎవరూ లేచిపోలేదంటే ఎంత రంజకంగా జరిగిందో వేరే చెప్పనవసరంలేదు.

శ్రీ దివాకర్లగారు యేకధాటిగా శ్రీనాధుని పద్యాలన్నీ వప్పచెప్పారు, మూలంలోని సంస్కృతశ్లోకాలను సైతం తడుముకోకుండా వల్లించారు. శ్రీనాథుడు పాటించిన మెళకువలనుగూర్చి విపులీకరించారు. దివాకర్ల వారి ధారణకు సదస్యులు తలవైపోక తప్పలేదు. శ్రీనాథుడివట్ల తనసొంత అవగాహన పిమిటో నవిమర్శకంగా చెప్పకపోయినా, కేవలం పద్యాలు వల్లిస్తూ పురాణ పక్కిలో చెప్పినా ఎంతో రంజకంగా వుండిందనే చెప్పాలి.

నేటితరం వారికి మన తెలుగు కావ్యాలు వంటపట్టకుండా పోతున్నాయి. ఈ దశలో దివాకర్లవారి ప్రసంగం సహజంగా నగిచ్చినట్లే వుంటుంది. జడ గమ్మత్తుల్లో మొగిస్తానంటూ ఇంకొక్క పద్యం చెప్పి ముగిస్తానంటూ ఒకటిన్నర గంటకు పైగానే ప్రసంగించారు శ్రీ దివాకర్లవారు. దాదాపు 70 పద్యాలు శ్లోకాలు వల్లించి అర్థవివరణ చేశారు. ప్రారంభంలో మరుపూరు కోదండరామరెడ్డిగారు దివాకర్ల వారినీ, రామదాసయ్యంగారుగార్ని తన సహజధోరణిలో పరిచయంచేశారు.

శ్రీరామదాసయ్యంగారు ఎనభైయేళ్ళు దాటి 'నోరబోసి, దూపుకుపార, చెవికి చెవుడు' మాను అతిసన్నృత్యాయాదము అయినా, శ్రీనాధుని గూర్చి దాదాపు 20 పేజీల వ్యసంగ పాఠం వ్యాసుకొల్పి బాగా స్పుటంగా చదివారు.

అనంతరం వై. వి. రెడ్డిగారి మనుమడు నగరు ఉపహారకృతిని శ్రీ రామదాసయ్యం

—తరువ 10 వ పేజీలో



విద్యానగర్ బాలకృష్ణ కళాసదస్సుకు డా. సి. నారాయణరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. వేదికమీద– సినారె, జిల్లా రివిన్యూఆఫీసరు పి. ఎల్. సంజీవరెడ్డి, మరుపూరు కోదండరామరెడ్డి; వుపన్యసిస్తున్న వారు పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి.

మనిషికకు మరోపేరు
దుర్గా సిమెంటు
కట్టుడ మేదైనా వాడేది దుర్గా పోర్ట్‌లెండ్ సిమెంటు. గత ముప్పది సంవత్సరాలుగా సాటిలేని మేటి.
DURGA CEMENT
ఇప్పుడు విరివిగా దొరుకుతున్నది
ఆంధ్రా సిమెంట్ కంపెని లిమిటెడ్
విజయవాడ.
AC(C)-75

# అద్భుతమైన వరివంగడం

## కటక్ పరిశోధనాసంస్థలో సృష్టి

### 85 రోజులలో కోతకు వస్తుంది–బెట్టప్రాంతాలకుకూడా అనుకూలిస్తుంది–నారుపోయవలసిన అవసరంలేదు

ఈనాడు భారతదేశంలో వరినిగురించిన పరిశోధన శరవేగంతో, ద్విగుణీకృతోత్సాహంతో సాగుతున్నది. శాస్త్రజ్ఞులు అహోరాత్రాలు కృషిచేసి ఒకదానిని మించిన రకం మరొకదానిని సృష్టిస్తున్నారు. ఒక మేలురకాన్ని శాస్త్రజ్ఞులు రూపొందించి, దాని విత్తనాలను పెంచి, రైతులకందజేసే సమయానికి అంతకన్న ఉత్తమరకం ఒకటి పరిశోధనశాలలో రూపొందుతున్నది.

ఈ మహాయజ్ఞం 1956 లో మొదలయింది. ఒకదేశకృషి చరిత్రలో 13 సంవత్సరాలు ఎక్కువకాలం అనిపించుకోదు. కాని ఈ త్రయోదశ వర్షాలలో, అంతకుముందెన్నడూ లేనంతగా వరిసాగు ముందంజ వేసింది. మన దేశంలో కి తైచుంగ్‌నేటివ్-1 రకం ప్రవేశించి అయిదేళ్ళయింది. తైచుంగ్ ధర్మమా అని వరి దిగుబడి సగటున హెక్టేరుకు 1-5 టన్నునుండి 4 టన్నులకు పెరిగింది. తైచుంగ్‌నాందిపలికిన వరి విప్లవచరిత్రలో ఐ. ఆర్. 8 మరొక ఉజ్వల అధ్యాయాన్ని సృష్టించింది.

ఈ రకాలన్నీకూడా అధిక దిగుబడుల నిచ్చినప్పటికీ, వీటివియ్యం అంతసన్నగా లేనందున, వీటికి బజారులో మంచిధర గిట్టలేదు. కనుక వీటిదిగుబడి గుణంతో, స్థానికరకాల నాణ్యతను కలిపినరకాన్ని సృష్టించడానికి యత్నించారు.


ఆ ప్రయత్న ఫలితమే "పద్మ"

రైతులోకం

"జయ" రకాలు. ఈ అద్భుత వరిరకాలు గతసంవత్సరమే విడుదలయ్యాయి. పద్మ వియ్యం నాణ్యంగావుంటాయి. జయ, ఐ. ఆర్. 8 కన్న 10 రోజులు ముందుగా కోతకు వస్తుంది; 10 శాతం ఎక్కువ రాబడినిస్తుంది.

ఈ ఏడాది ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో రైతులు 'పద్మ'ను సాగుచేశారు. వారి ఆశలు నిజాలయినవి కాని నేటిరైతులు ఉన్న మేలిరకాలతో తృప్తిచెందడంలేదు. ఇంకాఇంకా మంచి రకాలకోసం వారు ఎదురుచూస్తున్నారు.

—తరువ 10 వ పేజీలో



కటక్ వరి పరిశోధనా కేంద్రంలో కొత్త వరి వంగడాన్ని పరిశీలిస్తున్న శాస్త్రజ్ఞులు.

# పల్లెలు

(12వ పేజీ కాలమ్)

ఆ వర్గంవారు, ఆతరబోట్ల ఎవరేసేవాళ్ళు ఈ వర్గంవారు. వీళ్ళు అల్పాహారానికి పిలిస్తే వాళ్ళు అనేలా వీరిందుకు వాళ్ళ డిలంట్ అయితే వీళ్ళకి దిన్నరు... ఈ విధంగా జి. వ.- జి. కాం. లు పోటీ వడుతున్నట్లున్నాయి!

పురుషోత్తమ రెడ్డిగారు, పాలిచర్లవారి పాళెంలో 49 ఇండ్ల నివేశనాల పట్టాలు పంచారు. సమితి అధ్యక్షుడు శ్రీ నల్లప రెడ్డి శ్రీనివాసులురెడ్డి మోమిడి కాల్వ వతకాన్ని గూర్చి మంత్రిగారికి విన్నవించారు. తిక్కవరంలో హైస్కూలుకు శ్రీ పురుషోత్తమరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. గ్రామస్తులు పంటకేదు స్కీమును గూర్చి చెప్పుకున్నారు. మంత్రిగారు పంపింగు స్కీము అనుభవరమయికు 'ప్రయత్నిస్తా'మన్నారు. తర్వాత మంత్రిగారు విద్యానగర్ విద్యావంస్థలు శలవుల్లో వున్నాయి కాబట్టి, జనార్ధనరెడ్డిగారు మంత్రిగారికి వ్యవసాయ క్షేత్రాలను చూపించారు. వాకాడులో శ్రీ బాలకృష్ణారెడ్డిగారు స్వాగతమిచ్చి, సంస్థలను చూపారు. మధ్యాహ్నం మంత్రిగారు కోట గరల్స్ హైస్కూలుకు ప్రారంభోత్సవం జరిపారు. సమితి సిబ్బందికి ఇవ్వబడిన ఇండ్ల స్థలాల పట్టాలను పంచారు. విద్యుత్ శాఖవారు ఒక్కనెలలో పూర్తిచేసిన అరవపాళెం విద్యుత్ ప్రసారోత్సవంలో పాల్గొన్నారు. సర్పంచ్ శ్రీ ఎజ్. దశరథరామరెడ్డి ఎల్లసిరి కాల్వ మంజూరు చేయమని మంత్రిగారికి విజ్ఞప్తిచేశారు. పురుషోత్తమరెడ్డిగారు ఈ సభలో తెలంగాణా విషయం ప్రస్తావించి ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా వుండాలని, మద్యనిషేధం రద్దువల్ల వచ్చే ఆదాయాన్ని తెలంగాణా నిధులకు జమకట్టవచ్చునని చెప్పారు. డాక్టరు చెన్నారెడ్డి, లక్ష్మణ్ గారలు రాజకీయ స్వార్థంతో ప్రజలను పెడదారి పట్టించారని, వారి మోసాన్ని ప్రజలు తెలుసుకున్నారని పురుషోత్తమరెడ్డిగారన్నారు. పురుషోత్తమరెడ్డి ఇక్కడ కుటుంబ నియంత్రణ వుపకేంద్రభవనానికి ప్రవేశోత్సవం కూడా జరిపారు. ప్రసారోత్సవం జరిపిన మంత్రి శ్రీ సంజీవరెడ్డి లఘు ప్రసంగం చేశారు.

' ' '

సివిల్ సప్లయిల మంత్రి ఆనం సంజీవరెడ్డి వారంరోజులపాటు నెల్లూరులో మకాం వేసి, జి. వ. కార్యక్రమాలు, తన నియోజకవర్గం పర్యటన, కొరవసరవ విందులు వేడుకలతో గడిపారు. సంజీవరెడ్డి కార్యక్రమాలు చాలవున్నాయి. ఇన్ని కార్యక్రమాలకు హాజరవుతూ కూడా తాపీగా వున్నట్లు కనపడుతాడు సంజీవరెడ్డి!

నాయుడుపేట జూనియర్ కాలేజీకి, అరవపాళెం విద్యుత్ప్రసారానికి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవాలు జరిపిన విషయం పాఠకులకు తెలుసు. కోవూరు సమితి వుపాధ్యాయ మహాసభను ప్రారంభించాడు; పాటూరు, గుంపెర్లపాడు హైస్కూళ్ళకు, సంగం, కొరిమెర్ల పాఠశాల భవనాలకు; నార్తురాజుపాళెం మంచినీటి పథకానికి, శ్రీకొలనురోడ్డుకు సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవాలు జరిపారు.

పాటూరు హైస్కూలుకు శ్రీ పొన్నబోలు బలరామరెడ్డి దాతః పదివేల రూపాయలు విరాళమిచ్చారు. సంగం హైస్కూలు భవనానికి శ్రీమతి గొట్టి గుండాలక్ష్మమ్మ 20 వేలు విరాళమివ్వగా, 40 వేలతో భవనం నిర్మించబడింది.

ఇక ఈ సభల వుపన్యాసాలివ్వాలంటే మీకు విసుగు కలుగవచ్చు. అందువల్ల విశేషాలుమాత్రం చెప్తాను. ఆత్మకూరు పర్యటనలో రామరెడ్డి దశరథరామరెడ్డి గారు ఎక్కువగా వుపన్యాసాలు చేసినట్టున్నాడు. భారతదేశానికి వల్లభాయ్ పటేల్ ఎట్లనో, నెల్లూరు జిల్లాకు ఆనం సంజీవరెడ్డి అట్లా అని అన్నారు దశయ్య. ఆనంవారి వంశాన్ని రఘువంశంగాకూడా అభివర్ణించినట్లున్నాడు దశయ్య. చేర్మన్ చంద్రశేఖరరెడ్డిగారిని దశయ్య శ్లాఘించడం విశేషమే. జిల్లా నాయకత్వాన్ని చంద్రశేఖరరెడ్డికి దఖలు పరచినట్లున్నాడు దశయ్య. చంద్రశేఖరరెడ్డిగారి విద్యాసేవలను కూడా కొనియాడారు. చంద్రశేఖరరెడ్డి గారు కూడా సంజీవరెడ్డిని గూర్చి, స్వర్గీయ శ్రీ ఏ. సి. గూర్చి మాట్లాడారు కాని కొత్తదనంలేదు.

సంగం సభలో బుచ్చి సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారిని వేదికమీదకు ఆహ్వానించారు. ఆ ఆహ్వానం మైక్ ద్వారా రావాలన్నారు రెడ్డిగారు. అట్లనే మైక్‌లోనే పిలిచారు; లక్ష్మినరసారెడ్డిగారు వెంటనేపోయి ఆసీనులయ్యారు. లక్ష్మినరసారెడ్డిగారు సంజీవరెడ్డిగారి కార్యక్రమానికి రావడము, ఆత్మకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కండ్లూరి వెంకట సుబ్బారెడ్డిగారు రాకపోవడము రెండూ విశేషాలేనన్నారు పెద్దలు.

## గాంధీ శతజయంతి

బుచ్చి సమితిలోని బుచ్చి, ఇందుపూరు, ఆల్లూరు, దువ్వూరు, దామరమడుగు గ్రామాలలోను; కందుకూరులో గ్రామ స్వరాజ్య సంఘ కార్యకర్తలు; ఆనం భక్తవత్సలురెడ్డిగారితో ఈదూరు హైస్కూలు; బుచ్చి రేకాభివాద సంఘం; అన్నారెడ్డిపాళెం సాంఘిక సేవాసమాజంవారు గాంధీజీ శతజయంత్యుత్సవాలను చాల వేడుకగా జరిపారు.

## భూదానాలు

గాంధీ శతజయంతి సందర్భంలో భూదానకార్యక్రమంకూడా పుష్కలంగానే జరిగింది. 2 వతేది కలెక్టరు శ్రీ ఎం. ఎస్ శివరామన్‌గారు నెల్లూరు, ఆత్మకూరు, రాపూరు తాలూకాలోని 1414 మంది పేదలకు మొత్తం 1196 ఎకరాలు యిచ్చారు. ఈ భూమి వ్యవసాయానికి, ఇండ్లస్థలాలకుకూడా వుద్దేశించబడింది. ఈ సందర్భంలో గాంధీ శతవర్ష జయంతి హరిజన కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యాన వేదాయపాళెంలో ఒక సభ జరిగింది, జిల్లా రివిన్యూ ఆఫీసరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి అధ్యక్షతనసభ జరిగింది.

1-10-68 నుండి 2-10-69 లోగా జిల్లాలో భూమిహీనులకు 17768 ఎకరాల భూమి పంపకం జరిగింది, భూమి పొందినవారు 9618 మంది అయితే, అందులో హరిజనులు 2545 మంది. పల్లె మూడు మాసాల్లో హరిజనులకుమాత్రం 10,000 ఎకరాలు ఇవ్వమన్నామని రివిన్యూ ఆఫీసరు శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు. శ్రీమతి బెల్లాడి అన్నపూర్ణమ్మ, పినుగ పట్టాభిరామరెడ్డి, సమితి అధ్యక్షుడు రామిరెడ్డి దశరథరామరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ అశోక్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


జిల్లాలో అనేకచోట్లకూడా ఈ పట్టాల పంపక కార్యక్రమం జరిగింది.

——


సోనా ఎరువు వరి పంటకు
ప్రసిద్ధ గాంచినదని మీకు తెలియ పరుస్తున్నా



రెండువిధాలుగా పనిచేసే అద్వితీయమైన సోనా పుష్కలంగా పండించి
అధిక సంపాదనకు నాకెంతో సహకరించింది




SONA
సోనా
కాల్షియం అమ్మోనియం
నైట్రేట్ 25%N

ఉచితం
ఈ కూపనను పూర్తి చేసి యీ చిరునామకు పంపి సోనా వివరాలను ఉచితంగా పొందండి. పోస్టు బాక్సు నెం. 664 కలకత్తా-1
పేరు ____
____
చిరునామా ____
____
ZR




సోనా — పైర్లు ఏపుగా పెరుగుటకు మంచి శక్తివంతమైన ఎరువు. హిందుస్తాన్ స్టీల్ ఉత్పత్తి

